జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం | 22 | ఆగస్టు | 2025 | పేజీలు: 10

కాంగ్రెస్ ప్రభుత్వంలోని
**గ్రామాలు మరింత అభివృద్ధి**
ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
టిజిఐపిసి నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం
2








# శ్వాస నిత్య జీవితంలో భాగం కావాలి

**శ్వాస తోనే సంపూర్ణ ఆరోగ్యం**

**మాజీ హెూం మంత్రి తుళ్ళ దేవేందర్ గౌడ్**

**తుక్కుగూడ దేవేంద్ర విద్యాలయంలో శ్వాస పై అవగాహన**



**మహేశ్వరం,ఆగస్టు 21,(ప్రజా జ్యోతి):** శ్వాస నిత్య జీవితంలో భాగం కావాలని మాజీ హెూం మంత్రి తుళ్ళ దేవేందర్ గౌడ్ అన్నారు.విద్యార్థుల్లో అంతర్లీనమైన మేధో శక్తిని వెలికి తీసి మనసు శరీరాన్ని శక్తివంతం చేయడానికి శ్వాస నిత్య జీవితంలో భాగం కావాలని అందుకు రాష్ట్రంలోని మొదటిసారిగా దేవేంద్ర విద్యాలయ సాకర్డ్ పథ్ సంస్థలు సంయుక్తంగా శ్వాస కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మాజీ హెూంమంత్రి మాజీ రాజ్యసభ సభ్యులు తుళ్ళ దేవేందర్ గౌడ్ అన్నారు. గురువారం నాడు ..మిగతా 2లో

## వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులకు అవగాహన కల్పించిన

మహేశ్వరం ఏసీపీ శ్రీ ఎస్ జానకి రెడ్డి

కందుకూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ సీతారం

తహసిల్దార్ గోపాల్ ఎంపీడీఓ సరిత



**మహేశ్వరం, ఆగస్టు 21,(ప్రజా జ్యోతి):** వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని మహేశ్వరం ఏసీపీ శ్రీ ఎస్ జానకి రెడ్డి అన్నారు.మహేశ్వరం ..మిగతా 2లో



## రాజా బహదూర్ వెంకట రామ్ రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ బోర్డ్ మెంబర్‌గా శంకర్ రెడ్డి నియామకం

**ఆర్బివిఆర్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలి: మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

రాజేంద్రనగర్, ఆగష్టు 21 (ప్రజా జ్యోతి) రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. హైదరాబాదులోని రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ బోర్డ్ మెంబర్లను రిటర్నింగ్ ఆఫీసర్ ప్రొఫెసర్ వెంకట్ రెడ్డి ప్రకటించారు. మూడు మెంబర్లలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీకి చెందిన శంకర్ రెడ్డిని బోర్డు మెంబర్ గా ప్రకటించడంతో గురువారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డిని శంకర్ రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ ఎడ్యుకేషనల్ సొసైటీ కొరకు ..మిగతా 2లో

## ధాన్యాన్ని సేకరించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి**



**కలెక్టరేట్ మహేశ్వరం,ఆగస్టు 21, (ప్రజా జ్యోతి)** రానున్న ఖరీఫ్ సీజన్లో అవసరమైన ధాన్యాన్ని సేకరించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో 33వేల హెక్టార్ల ధాన్యం సేకరణ అంచనా వేసినందున, ఎక్కడ కూడా సమస్య తలెత్తకుండా ముందస్తుగా గుర్తించి పరిష్కరించాలన్నారు. ధాన్యం కొనుగోలుకై 33 కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు ఎలక్ట్రానిక్ ..మిగతా 2లో

## రాజా బహుదూర్ వెంకట రామ్ రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ బోర్డ్ మెంబర్‌గా శంకర్ రెడ్డి నియామకం

**మొదటి పేజీ తరువాయి...**

బోర్డు మెంబర్లు అంతా కష్టపడి సొసైటీ అభివృద్ధి కొరకు కృషి చేయాలన్నారు. బోర్డు మెంబర్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీలో తన అవకాశం కల్పించి బోర్డు మెంబర్గా ప్రకటించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు

## వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి



**మొదటి పేజీ తరువాయి...**

నియోజకవర్గం కందుకూర్‌లో వినాయక చవితి సందర్భంగా పీస్ కమిటీ మీటింగ్ కందుకూర్ మండల కేంద్రంలోని ఎం ఆర్ ఆర్ కన్వెన్షన్ హాల్‌లో గురువారం నాడు నిర్వహించారు. కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి, రాబోయే వినాయక చవితి సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, భద్రతా చర్యలపై సూచనలు చేశారు. ఈ సమావేశానికి మహేశ్వరం ఏసీపీ శ్రీ ఎస్ జానకి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, వినాయక చవితి వేడుకలు శాంతియుత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని కోరారు. మండప నిర్వాహకులు పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, అలాగే మండపంలో ఏర్పాటు చేసే విద్యుత్తు సరఫరా కోసం నాణ్యమైన కరెంటు వైర్లను వినియోగించాలని భద్రతలో భాగంగా గణేష్ నవరాత్రులు నిర్వహించే ప్రధానమైన మండపాల్లో నిర్వహకులు మండపం పరిసర ప్రాంతాలతో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ సీతారం, తహసిల్దార్ గోపాల్ , ఎంపీడీఓ సరిత , ఏఈ వేణుగోపాల్ రెడ్డి,ఏఈ రవి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నాగార్జున, మెడికల్ ఆఫీసర్ ఉమెర సుల్తానా, స్థానిక నాయకులు హాజరై, మండప నిర్వాహకులకు అవసరమైన సూచనలు అందించారు.




# శ్వాస నిత్య జీవితంలో భాగం కావాలి

**మొదటి పేజీ తరువాయి...**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ లో దేవేంద్ర విద్యాలయ ప్రాంగణంలో రాష్ట్రంలోనే మొదటిసారి గా వయసుతో సంబంధం లేకుండా విద్యార్థి దశ నుండి ధ్యాస యోగ ప్రక్రియ శ్వాసను పరిచయం చేయడం జరిగిందని దీనివల్ల మంచి ఆరోగ్యం దృష్టి కోణం, దృఢ శక్తి, స్థిత ప్రజ్ఞత పెరుగుతుందని వివరించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు దేవేంద్ర విద్యాలయం లో మొదటి సారిగా 40 నిమిషాల కాలాంశం తో శ్వాస స్వస్థత స్వశక్తి విషయంపై అవగాహన కల్పించి మన శక్తి మనలోనే ఉందని విషయాన్ని గ్రహించి అనుసరించే విధంగా శిక్షణ ఇస్తామని తెలిపారు. తదానంతరం మన పూర్వీకులు యోగ ధ్యాన ప్రక్రియల ద్వారా ఒత్తుడులను అధిగమించి ఆయురారోగ్యాలతో నిండు జీవితాలు గడపాలని ఎవరికీ సమస్య ఒత్తిడి వచ్చిన భయపడవద్దని సమస్యను పరిష్కరించే ఆలోచన చేయాలని ఏకాగ్రత




జ్ఞాపకశక్తి అలవర్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.సాకర్డ్ పథ్ ఉషారాణి మాట్లాడుతూ శ్వాస అనే ధ్యాన యోగ ప్రక్రియ మనసు శరీరం ఆత్మ మధ్య సమతుల్యతను పునరుద్ధరణ జరుగుతుందని దయానందన జీవితానికి కావలసిన శక్తిని ఆలోచన దృక్పధాన్ని స్పష్టతను అంతర్గత శాంతి భావోద్వేగా బలాన్ని మన బలాన్ని పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాకర్డ్ పథ్ వ్యవస్థాపకురాలు ఇండియా, యు.ఏ. ఇ ఉషా,టీవిజయేందర్ గౌడ్,డైరెక్టర్ దేవేంద్ర విద్యాలయ టీ.వినేయేదర్ గౌడ్,డైరెక్టర్ దేవేంద్ర విద్యాలయ టి. శ్వేత, కరెస్పొండెంట్ దేవేంద్ర విద్యాలయ యస్. మాధవి శాస్త్రి, ప్రిన్సిపాల్ దేవేంద్ర విద్యాలయ కె ఉషా రాణి,వైస్ ప్రిన్సిపాల్ దేవేంద్ర విద్యాలయ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోని గ్రామాలు మరింత అభివృద్ధి

### ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

### టిజిఐఐసి నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం

**యాచారం, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సమగ్ర అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. టిజిఐఐసి నిధులు సుమారు రూ. 10 కోట్ల 27 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు మండల పరిధిలోని కుర్మిద్ద (మంగలిగడ్డతండా) లో సీసీ రోడ్డు, యూజీడి, గ్రంథాలయ భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్, గౌడ కమ్యూనిటీ హాల్, సత్యనారాయణ స్వామి కమ్యూనిటీ హాల్, జిపి బిల్డింగ్ ఇతర పనులతో పాటు తాడిపర్తిలో సిసి రోడ్లు, యూజిడీలు, బీసీ కమ్యూనిటీ హాల్, యాదవ కమ్యూనిటీ హాల్, వెటర్నరీ హాస్పిటల్, అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్డు, మినీ ఫంక్షన్ హాల్, ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రారంభమైన నుంచి నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధి పథంలో



పురోగమిస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ అవుతుందన్నారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందేలా మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని సేకరించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

పరికరాల పనితీరును మరొకసారి పరిశీలించాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన పరికరాలను, గన్నీ బ్యాగులను, టార్పిలిన్స్ అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆయన సూచించారు.పౌర సరఫరాల శాఖ అధికారి వనజాత, జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డీఆర్డీఓ శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారి ఉష, జిల్లా కో ఆపరేటివ్ అధికారి సుధాకర్, మార్కెటింగ్





శాఖ అధికారి రియాజుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా తప్పదు

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**14వ డివిజన్ పీరంచెరువు ఆబాది ఏరియాలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**






**రాజేంద్రనగర్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా తప్పదని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 14వ డివిజన్ పీరం చెరువు ఆబాది ఏరియాలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పమన్నారు. ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.

ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ గణేష్, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

**కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపం బయటపడింది : రాహుల్ గాంధీ ఓబీసీ నినాదం ఉత్తదే**

**బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



**హైదరాబాద్, ఆగస్ట్ 21 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఓబీసీ లను మరోసారి మోసం చేసిందని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. దేశ జనాభాలో ఓబీసీలు 70 కోట్ల మంది ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఓబీసీ వ్యక్తి దొరకలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపం మరోసారి బయటపడిందన్నారు. రాహుల్ గాంధీ ఓబీసీ నినాదం ఎత్తుకొని దేశమంతా తిరుగుతుంటే ఓబీసీల నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థి రాహుల్ గాంధీకి కన్పించలేదన్నారు. రాహుల్ గాంధీ ఓబీసీ నినాదం ఉత్తదే అన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి ఓబీసీలను మోసం చేస్తూ పబ్బం గడుపుతుందన్నారు.

## పునరుత్పాదక ఇంధన రంగంలో కేపీ గ్రూప్ వృద్ధి




**హైదరాబాద్, ఆగస్ట్ 21 (ప్రజా జ్యోతి):** భారతదేశ పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రముఖ పేరున్న కెపి గ్రూప్ గ్రీన్ హైడ్రోజన్, బిఇఎస్ఎస్, ఫ్లోటింగ్ సోలార్, ఆఫ్షోర్‌లలో శక్తివంతమైన విస్తరణతో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో కేపీ గ్రూప్ ను విస్తరిస్తున్నట్లు కేపీ గ్రూప్ ప్రతినిధి డాక్టర్ ఫరూక్ జి పటేల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2030 నాటికి 10 గిగావాట్ల సామర్థ్యాన్ని చేరుకోవాలనే స్పష్టమైన లక్ష్యంతో తన విస్తరణను వేగవంతం చేస్తోందన్నారు.

## పోచారం మున్సిపాలిటీ కమిషనర్‌గా నిత్యానంద్



**ఘట్కేసర్, ఆగస్ట్ 21(ప్రజా జ్యోతి ):** ఘట్కేసర్ పరిధిలోని పోచారం మున్సిపాలిటీ కమిషనర్ బదిలీ పై వెళ్లారు, అయన స్థానంలో ఎల్లం పేట నుండి నిత్యానంద్ పదవి భాద్యత లు చేపట్టారు, ఈ సందర్భంగా నూతన కమిషనర్ ను శాలువాతో సన్మానించారు, మేనేజర్ అశోక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు,

## ఘనంగా అనాధల హక్కుల సంస్థ అధ్యక్షులు వెంకటయ్య జన్మదిన వేడుకలు



**హైదరాబాద్, ఆగస్ట్ 21 (ప్రజా జ్యోతి) :** రెండున్నర దశాబ్దాలుగా అనాధ హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడుతున్న తెలంగాణ అనాధ హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాధ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య జన్మదిన వేడుకలు ఎంబీసీ కార్పొరేషన్ సీఈఓ కార్యాలయంలో సీఈఓ అలోక్, కార్యాలయం అధికారులతో ఘనంగా నిర్వహించారు. వెంకటయ్య గత 20 ఏళ్ళుగా అనాధల సంక్షేమం కోసం ప్రాణలకు తెగించి నిరాహార దీక్షలు చేసి ఇప్పటికే ఎన్నో జీవోలు 47, 28, 124, 254 లను తీయించారు. జాతీయ ముందుగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఓబీసీ సంఘం వ్యవస్థాపకులు నరేందర్, ఓబీసీ సాధన సమితి అధ్యక్షులు తీపిరిసేటీ శ్రీనివాస్ ఓబీసీ సాధన సమితి ప్రధాన కార్యదర్శి మోహన్ చౌవన్, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు సమ్మయ్య, బైలు కమ్మర హైదరాబాద్ అధ్యక్షులు, సెక్రటరీ హిరలాల్, ఓయూ పీజీ, పీహెచ్డీ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా నాయకులు, వివిధ కుల సంఘం నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి

**బాలాపూర్ గణేష్ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు**

**మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి**







**మహేశ్వరం, ఆగస్టు 21,(ప్రజా జ్యోతి):** దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు,మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి అన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బాలాపూర్ గణేష్ ని ఈ సంవత్సరం కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని బాలాపూర్లో రాచకొండ సీపీ సుధీర్ బాబు పర్యటన

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు బాలాపూర్ గణేశ్ మండప ప్రాంతాన్ని సందర్శించారు. మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి, బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితి ఛైర్మన్ కళ్లెం నిరంజన్ రెడ్డితో కలిసి ప్రజల ప్రవేశం, పార్కింగ్, ట్రాఫిక్ సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. మండప పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, భక్తుల రాకపోకలు సాఫీగా జరిగేలా అధికారులు అన్ని విభాగాలతో సమన్వయం చేసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్ని ఏర్పాట్లు తీసుకోవాలని సీపీ అన్నారు.

## మహంకాళి నగర్ కాలనీలో స్థానిక సమస్యలపై

# పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 21 (ప్రజా జ్యోతి) :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని మహంకాళి నగర్ కాలనీ లో డ్రైనేజీ పొంగి వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను పరిశీలించారు. కాలనీ లో రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరును వెంటనే క్లియర్ చేసి సమస్యను పరిష్కరించాలని జల మండలి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రగతి నగర్ నుండి వస్తున్న డ్రైనేజీ నీరును ఎల్లమ్మచెరువులో కలవకుండా దారి మళ్లించే





విధంగా జరుగుతున్న పైప్ లైన్ నిర్మాణ పనులు పూర్తయితే సమస్య శాశ్వతంగా పరిష్కరించబడుతుందని తెలియచేసారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీ లలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ సమస్యలు వస్తున్నాయని, వాటిని కూడా జిహెచ్ఎంసి, మాన్ సున్, హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో లద్దే నాగరాజు, దాతి రమేష్, నిరంజన్, షౌకత్ అలీ మున్నా, గురునాథ్, కాశప్ప, కాంతప్ప, విజయ్, రాకేష్, హీరా లాల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్

**కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నేతలు తుంగ బాలు, ఆంజనేయులు**



**శేరిలింగంపల్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు శేరిలింగంపల్లి యువ నేత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సహచర తెలంగాణ విద్యార్థి నేతలు తుంగ బాలు, ఆంజనేయులు, విద్యార్థి సంఘం నేతలతో పాటు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి విష్ చేశారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాక్షించారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడిన ఘటనలు గుర్తు చేసుకున్నారు. కెసిఆర్ బాటలో ఉద్యమ స్ఫూర్తితో కాంగ్రెస్ సర్కార్ పై అలుపెరగని పోరాటం చేస్తున్నారు అని గెల్లు శ్రీనివాస్ ను రవీందర్ యాదవ్ కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని బలమైన పోరాటాలు చేసేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారు అని రవీందర్ యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్.. నాయకులు కార్తీక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమాభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం....



**తిరుమలగిరి ఆగస్టు 21(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమాభివృద్ధ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిచ్చయంతో పనిచేస్తుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు.నియోజకవర్గంలో 31 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గురువారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబందిత లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని,పేద కుటుంబాలు ఆడపిల్లల పెళ్లిళ్లు చేసి అప్పుల పాలు కావొద్దనే సంకల్పంతోనే ప్రభుత్వం కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకం ద్వారా1లక్ష రూపాయలను1లక్ష16వేల రూపాయలు పెంచి అందజేస్తుందని అన్నారు.లబ్ధిదారులకు సకాలంలో చెక్కులు అందజేసేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో నిరంతరం పర్యవేక్షించి చెక్కుల పంపిణీ ఆలస్యం కాకుండా చూస్తున్నారని అధికారులు కూడా నిబద్దతతో పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జెన్నారా క్లినిక్స్ ప్రారంభించిన నటి శ్రీయా శరణ్

**చర్మ సంరక్షణ, సంపూర్ణ ఆరోగ్యానికి కొత్త నిర్వచనం**



**సోమాజిగూడ,ఆగస్టు21(ప్రజాజ్యోతి) :** చర్మ సంరక్షణ, సౌందర్య చికిత్సలను మరింత అందుబాటులోకి తీసుకురావడంలో తమ ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిని జెన్నారా క్లినిక్స్ చేరుకుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సరికొత్త బ్రాంచ్ ప్రారంభోత్సవానికి ప్రముఖ భారతీయ నటి శ్రీయా శరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రపంచస్థాయి వైద్య నైపుణ్యం, అత్యాధునిక సాంకేతికతను మేళవించి, జెన్నారా క్లినిక్స్ హైదరాబాద్‌లో చర్మ, వెంట్రుకల సంరక్షణలో అత్యంత విశ్వసనీయమైన క్లినిక్స్‌లో ఒకటిగా ఎదిగిందన్నారు. జెన్నారా క్లినికల్ కచ్చితత్వంతో పాటు వెచ్చదనం, ప్రశాంతతను అందించే చికిత్సలు అందుబాటులో ఉంటాయి. రోగులు చర్మాన్ని పునరుత్తేజితం చేసే చికిత్సలు, జుట్టు పెరుగుదలకు పీఆర్పీ, క్లినికల్ ఫేషియల్స్, మొటిమలు, మచ్చల నిర్వహణ, యాంటీ-ఏజింగ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సేవలను ఆశించవచ్చు. క్లినిక్‌లో డెర్మటాలజీతో పాటు సంపూర్ణ సంరక్షణను కలిపే ప్రత్యేకమైన వెల్‌నెస్ ప్రోగ్రామ్‌లను కూడా ప్రవేశపెడుతున్నారు. ఇది కేవలం ఒక చర్మ క్లినిక్ కంటే ఎక్కువ అని తెలియజేస్తుందన్నారు. జెన్నారా ఎదుగుదల వెనుక బలమైన నాయకత్వ బృందం ఉందన్నారు. ఈ బృందంలో గోకుల్ కృష్ణ వంకాయలపాటి, కంచర్ల నాగ లక్ష్మి రెడ్డి, ప్రియాంక రెడ్డి ముత్యాల, అధిప్ అయ్యర్, ఇసుకపట్ల మహేశ్వరి ఉన్నారన్నారు. వీరంతా క్లినికల్ ఎక్సలెన్స్‌తో పాటు రోగుల ఆత్మవిశ్వాసం, సంరక్షణపై పూర్తి దృష్టి సారించే జెన్నారా తత్వాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారన్నారు.

## రైతులకు రాయితీతో వ్యవసాయ యంత్రాలు

**ఎస్సీ, ఎస్టీ మహిళ రైతులకు వ్యవసాయ యంత్రాలపై 50 శాతం సబ్సిడీ**



**చేవెళ్ల ఆగస్టు 21(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలో రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయధికారి శంకర్ లాల్ తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. రైతులు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీపై, మిగతా రైతులకు 40 శాతం సబ్సిడీపై బ్యాటరీ స్ప్రేయర్ -175, పవర్ స్ప్రేయర్ -24, రోటవేటర్లు - 9, కల్టివేటర్లు, కేజీ వీల్స్, ఏంబిప్లౌ, డిస్క్ హారో, రోటో పడ్లర్ -11, ట్రాక్టర్ తో ఎరువులు విత్తనాలు వేసే డ్రిల్లు -2, బండి ఫార్మర్ -1, పవర్ వీడర్ -1, బ్రష్ కట్టర్- 3, పవర్ టిల్లర్ -1, మొక్కజొన్న షెల్లర్ -1, స్ట్రా బెలర్ -2 వ్యవసాయ పనిముట్లు ఇస్థామని పేర్కొన్నారు. రైతులు పట్టాదారు పాసుబుక్కు, ఆధార్ కార్డు, ఫోటోతో పాటు ట్రాక్టర్ తో నడిచే పనిముట్లకు ట్రాక్టర్ ఆర్సిని జతపరిచి సంబంధిత వ్యవసాయ శాఖ విస్తరణ అధికారికి ఇవ్వవలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదావకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి కోరారు.

# దోమలే కదా అని నిర్లక్ష్యం చేసి జ్వరాల బారినపడకండి

**దోమలు అత్యంత ప్రమాదం కుట్టకుండా జాగ్రత్త పడాలి**

**ప్రపంచ దోమల దినోత్సవం పై అవగాహన**

**మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్**



**మహేశ్వరం, ఆగస్టు 21,(ప్రజా జ్యోతి):** దోమలే కదా అని నిర్లక్ష్యం చేసి జ్వరాల బారినపడకండి అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహేశ్వరం లో జంతు శాస్త్ర విభాగం జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ మాట్లాడుతూ " దోమలు అత్యంత ప్రమాదం కుట్టకుండా జాగ్రత్త పడండి"అను నినాదంతో ఇంటింటికి వెళ్లి తమ గ్రామ ప్రజలకు దోమల వల్ల కలిగే వ్యాధులు ,మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా గురించి అలాగే గ్రామంలో దోమల లార్వాలు ఎదగకుండా ,టైర్లల్లో ,కొబ్బరిచిప్పలలో పగిలినకుండలలో నిల్వ ఉన్న నీటిని తొలగించి దోమల పెరుగుదల నివారణ చర్యలు చేపట్టి అవగాహన కల్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో జంతు శాస్త్ర విభాగాధిపతి ఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో దోమల వలన వ్యాప్తి చెందే వివిధరకాల వ్యాధులు , దోమలను నిర్మూలించె మార్గాలను గూర్చి విద్యార్థులు వారి అభిప్రాయాలను పోస్టర్ల ద్వారా వ్యక్తపరిచారు అనంతరం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో అధ్యాపకులు విద్యార్థులు విధిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాసుద్దీన్ ఫారూఖి ,డాక్టర్ ఉపేంద్ర, నరేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి రెడ్డి డాక్టర్ ఫర్ హత్ నాస్నీన్, డాక్టర్ గోపాల్, చిన్నోజి, యం సునీత, రవళిక,సన్నీ పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గా మాత ఆలయ 13వ వార్షికోత్సవం...





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్ 21(ప్రజా జ్యోతి)** కూకట్ పల్లి నియోజకవర్గంలో ఓల్డ్ బోయిన్ పల్లి భవాని నగర్ శ్రీ దుర్గా భవాని మాత ఆలయ13వ వార్షికోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. ఉదయం108కలశం పూజ,గణపతి హెూమం,11గంటలకు చండీ హెూమం మధ్యాహ్న అన్నదాన కార్యక్రమం సాయంత్రం సామూహిక బోనాలతో వేడుకలు ముగిసాయి. ఈ కార్యక్రమానికి119వ డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మక్కాల నర్సింగ్ రావు,కర్రే జంగయ్య,బుర్ర యాదగిరి,మట్టి శీను,మేకల హరినాథ్,రాజుగౌడ్,దేవేందర్, సాయిలు,సుందర్,వెంకటేష్,సతీష్ యాదవ్, ఆంజనేయులు, లలిత,సునంద,రాము తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్ 21 హఫీజ్ పేట్ డివిజన్‌లో పడకేసిన శానిటరీ విభాగం



**శేరిలింగంపల్లి,ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** గత నెల క్రితం ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు భారీ ఎత్తున శానిటరీ డ్రైవ్ అని 15 రోజులు వాడవాడలు తిరిగిన కానీ వారు చేసింది ఏమీ లేదు ఫోటోలు దిగి ప్రెస్ నోట్ పెట్టింద్రు తప్ప ఎక్కడి చెత్త అక్కడనే మూలుగుతుంది ఇప్పుడు వర్షాకాలం ఇలా చెత్త కుప్పలు తెప్పలుగా ఉంటే ఈగలు దోమలు చేరి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఎంతైనా ఉంది సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ మేడం,డాక్టర్ రవి తమరు మంజీరా రోడ్డుపైన ఉన్న ఈ చెత్తను చూడలేరా ప్రతిరోజు మీరు ఇదే రోడ్డు గుండా తిరుగుతారు ఇలా ప్రతి వాడలో చెత్త మూలుగుతూ ఉంది కావున ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఎప్పటికప్పుడు చెత్తను నివారించి ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని నిరంతరం ప్రజల కోసం పరితపించే మీ మిద్దెల మల్లారెడ్డి టిఆర్ఎస్ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షుడిగా డిమాండ్ చేస్తున్నాడు

# గణేష్ ఉత్సవ సందర్భంగా నిర్వాహకులకు సమీక్ష సమావేశం



**జోనల్ కమిషనర్ బీ హేమంత్ సహదేవరావు**

**బిజెపి నాయకులు**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ కార్యాలయంలో జోనల్ కమీషనర్ బీ. హేమంత్ సహదేవ్ రావు నేతృత్వంలో గురువారం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు,జిహెచ్ఎంసి వెస్ట్ జోన్ పరిధిలోని వివిధ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లు,ఇతర ప్రభుత్వ విభాగాల అధికారులతో గణేష్ ఉత్సవాలకు జరుగుతున్న ఏర్పాట్లపై సమీక్ష జరిగింది,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం శ్రీ వినాయక ఉత్సవాల సందర్భంగా జరిగిన తప్పిదాలను,లోటుపాట్లను సరిచేసుకుంటూ,వెస్ట్ జోన్ పరిధిలోని సర్కిల్ వారీగా ప్రతి డివిజన్లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందివ్వడం జరుగుతుంది,

శ్రీ వినాయకనీ మండపాల ఏర్పాటు నుంచి వినాయక నిమజ్జనం జరిగే అంతవరకు, బేబీ పాండ్ ల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని వినాయ నాయకుని ఊరేగింపు సందర్భంగా ఎలాంటి ఇబ్బందు కలవకుండా రోడ్డు మరమ్మతులు చేయడం,లేదా కొత్తగా రోడ్డు ఏర్పాటు చేయడం వీధిలైట్లు ఏర్పాటు చేయడం, స్వచ్ఛత పాటిస్తూ రానున్న ఈ వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో ప్రజలకు అన్ని రంగాలకు చెందిన ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండాలని, సంబంధిత అధికారులకు, ఎలాంటి సమాచారం కావాలన్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు అందుబాటులో ఉంటారని, ప్రధానంగా వినాయక నిమర్జనం ఊరేగింపు సమయంలో ఎలక్ట్రికల్ విభాగం వారు ప్రత్యేకంగా విధులు నిర్వహిస్తూ,ఎలాంటి ఇబ్బందు కలగకుండా చూడాలని అని అన్నారు,

ఈ సమావేశంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు కైతాపురం జితేందర్, ఆంజనేయులు,కృష్ణ,అజయ్,స్వామి,గొల్లపల్లి రాంరెడ్డి,శివకుమార్,శివ యాదవ్, బాలరాజు,విజయ్ కుమార్,వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## చాయ్ కా అడ్డా షాప్‌ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 21 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల డిఎల్ఎఫ్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ కా అడ్డా ను రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కార్పొరేటర్ ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని, యువత యొక్క స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కైలాస సంగమేష్ గుప్త,శ్రీనివాస్ గుప్త, ప్రవీణ గుప్త,నటరాజ్,సాగర్,ఆనంద్, వెంకటేష్,రాహుల్,యశ్వంత్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో నూతన మైక్ సెట్‌ను అందించిన పర్వత సతీష్ కుమార్, సంధ్యారాణి



**కూకట్ పల్లి, ఆగస్ట్ 21 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామక్రిష్ణ నగర్ పోచమ్మ ఆలయంలో వెంకటేశ్వర్ నగర్ కు చెందిన పర్వత సతీష్ కుమార్, సతీమణి సంధ్యారాణి కుమార్తె పర్వత నిఖిల మానస పటేల్ జన్మదినం సందర్భంగా నూతన నూతన మైక్ సెట్ ను అందించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్వాల్ మదు, ప్రధాన కార్యదర్శి వల్లం గిరి, మధుసూదన్, కోశాధికారి తలారి రాజు, లద్దిపీర్ల రవికాంత్ గౌడ్ అధ్వర్యంలో అడిగిన వెంటనే డొనేట్ చేసిన దాతకు వారందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బత్తుల రాంనర్సయ్య, కోడే చంద్రశేఖర్, డిజే నవీన్, సుంకరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెరాస నేత గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 21 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా బంజారా హిల్స్ లోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ప్రాంగణంలో క్యాన్సర్ వ్యాధి బాధితులకు వారి 250 కుటుంబాలకు ఆహారం అందించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ ఆయురారోగ్య లతో అష్ట ఐశ్వర్య లతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు. ఇందులో పలువురు విద్యార్థి నాయకులు జోగు కిరణ్, కట్ట శ్రీనివాస్, వై. రాజు, ఏ. దుర్గ ప్రసాద్, మణికంఠ, కే. వెంకట్, బబ్లు, భరత్, లోకేష్, చందు, రవి తదితరులు పాల్గొన్నారు.

## భద్రత బందోబస్త్ నిమిత్తం గణేష్ ఆన్లైన్ నమోదు తప్పనిసరి

**ధారూర్ ఎస్ఐ రాఘవేందర్**



**ధారూర్ ఆగస్ట్ 21(ప్రజా జ్యోతి):** గణేశ్ ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరి ఆన్లైన్ లో నమోదు చేసుకావాలని ధారూర్ ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం మరియు బందోబస్త్ నిమిత్తం మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్ అప్లికేషన్ చేసుకోవాలి.దీని కొరకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని మొబైల్ ద్వారా గానీ, కంప్యూటర్ ద్వార గానీ నమోదు చేసుకోవచ్చని తెలిపారు.మండలంలోని ప్రతి మండపం యొక్క సమాచారం ఉండటం వలన ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.అదే విధంగా మండపాల దగ్గర నాణ్యమైన విద్యుత్ తీగలు వాడాలని షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ రాఘవేందర్ సూచించారు.

# బుల్కాపూర్ నాలాను ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నాలాలు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న పట్టించుకోని మున్సిపల్, హైడ్రా అధికారులు**

**బిఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం దూళిపాక**





**రాజేంద్రనగర్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** బుల్కాపూర్ నాలాను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం దూళిపాక డిమాండ్ చేశారు.

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పుప్పాలగూడలో స్థానిక నాయకులతో కలిసి బుల్కాపూర్ నాలాను పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మని కొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడలో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలు అపర్ణ జీవాస్, సాస్ ఐవా మధ్య ప్రవహించే బుల్కాపూర్ పురాతన నాలాను బిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. బుల్కాపూర్ నాలాపై కొన్ని చోట్ల నీటికి అడ్డంగా చిన్న పైపులు వేసి మట్టి నింపి రోడ్డు వేసుకున్నారు. మురికినీటి వ్యవస్థను సరిదిద్దకుండా అపర్ణ జీవాస్, పక్కగా ఉన్న మురికినీటి హోల్ మార్క్ వినినియా దగ్గర ఉన్న గండిపేట హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ పైపులు మీదుగా తాత్కాలికంగా మురుగునీరు వెళ్లడానికి ఏర్పాటు చేయడం జరిగిందని, దీని కారణంగా రాబోయే రోజుల్లో అటు ముష్కిం చెరువు కలుషితం అవుతుందన్నారు. ఇటు స్థానికులకు మురుగు నీటి కారణంగా ఎన్నో సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని మంచినీటి పైపులైను పై మురుగునీరు ప్రవహిస్తున్న కారణంగా రాబోయే రోజుల్లో హైదరాబాద్కు సరఫరా అవుతున్న మంచినీరు కలుస్తమయ్యే ప్రమాదం ఎంతైనా ఉందన్నారు. మణికొండ మున్సిపాలిటీలో ఎన్నో బహుళ అంతస్తుల సముదాయాలు నిర్మాణం జరుగుతున్నాయని, వాటి గుండ ప్రవహించే బుల్కాపూర్ నాలాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి ఆక్రమణలు అయినా చోట పూర్తిగా తొలగించి ఆక్రమించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బహుళ అంతస్తుల నిర్మాణం కొరకు నిర్మించిన రెడ్డి మిక్స్ ప్లాంట్ల వల్ల వాటి నుంచి వచ్చే కాలుష్యం పూర్తిగా చుట్టుపక్కల ఉన్న ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతుంది అన్నారు. ఇప్పటికైనా మణికొండ మున్సిపాలిటీ, హెచ్ఎండిఏ, హైడ్రా, ఇరిగేషన్, రెవెన్యూ, అధికారులు తక్షణమే స్పందించి బుల్కాపూర్ నాలా ఆక్రమణలు పూర్తిస్థాయిలో తొలగించి నాలాను ధ్వంసం చేసి ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డమీది నరేందర్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, అందే లక్ష్మణరావు, సంతోష్, యాలాల కిరణ్,ఆరిఫ్ మహమ్మద్, రాజేంద్రప్రసాద్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్య సంరక్షణకు 'కేర్ హాస్పిటల్స్-ఎమోహా' భాగస్వామ్యం

**ఈ భాగస్వామ్యంతో వృద్ధుల జీవితాలు మరింత సురక్షితం, సంతోషకరం**

**కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్**




**హైదరాబాద్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ సీనియర్ సిటిజన్స్ దినోత్సవం సందర్భంగా 'కేర్ హాస్పిటల్స్' దేశంలోని ప్రముఖ వృద్ధుల సంరక్షణ సంస్థ అయిన 'ఎమోహా'తో కలిసి హైదరాబాద్‌లో వృద్ధుల సంరక్షణలో కొత్త దిశ చూపే ఒక ముఖ్యమైన భాగస్వామ్యాన్ని ప్రకటించింది. కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ మాట్లాడుతూ ప్రతి తల్లి, తండ్రి సురక్షితంగా, ఆదరణగా, శ్రద్ధగా ఉండేలా చూసే దిశగా ఇది ఒక పెద్ద ముందడుగు కానుందన్నారు. ఈ అక్టోబర్ 1న హైదరాబాద్‌లోని కేర్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక జెరియాట్రిక్ కేర్ ఫెసిలిటీ ప్రారంభం కానుందని తెలిపారు. సమగ్ర వృద్ధాప్య సమస్యల అంచనా నుండి ఆధునిక వైద్య చికిత్సల వరకు అన్ని సేవలు అందించ బడతాయన్నారు. దీర్ఘకాలిక, సంక్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో ఉన్న వృద్ధులకు ఇది మొదటిసారి అందించే ప్రత్యేక వైద్య సంరక్షణ కేంద్రంగా నిలుస్తుందన్నారు. ఎమోహా ఎల్డర్‌కేర్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు సౌమ్యజిత్ రాయ్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం వల్ల ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యే వృద్ధులకు ఇంట్లోనే నిపుణుల వైద్య సహాయం, కరుణతో కూడిన సంరక్షణ అందుతుందన్నారు. దీంతో తిరిగి అనారోగ్యం పాలయ్యే ప్రమాదం, మళ్లీ ఆసుపత్రిలో చేరే అవసరం, భావోద్వేగ క్షోభలు తగ్గుతాయన్నారు. డిశ్చార్జ్ అయిన తర్వాత ఎమోహా శిక్షణ పొందిన కేర్‌టేకర్లు, నర్సులు, సంరక్షణ బృందం ముందుకు వచ్చి మందులు ఇవ్వడం, ప్రాణాధారాలను చెక్ చేయడం, రోజువారీ ఆరోగ్య అవసరాలు తీర్చడం వంటి సేవలు అందిస్తారని తెలిపారు.

# ప్రయాణికురాలిని కాపాడిన ఆర్ పి ఎఫ్ కానిస్టేబుల్



**తిరుమలగిరి ఆగస్టు 21(ప్రజాజ్యోతి)**

ప్రయాణికురాలి ప్రాణాలను కాపాడడంలో రైల్వే పోలీస్ కానిస్టేబుల్ సంజయ్ కుమార్ అసాధారణమైన ధైర్యం,అప్రమత్తత,విధి నిర్వహణ పట్ల అంకితభావాన్ని ప్రదర్శించారు.ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లా నివాసి ముప్పినేటి శారద సీటు నంబర్ 72లో ప్రయాణిస్తున్నారు.కదులుతున్న రైలు బయలుదేరే సమయంలో ఆమె రైలు ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా బ్యాలెన్స్ కోల్పోయి ఫుట్‌బోర్డ్ దగ్గర ప్రమాదకరంగా జారికింద పడిపోయాడు. అదే సమయంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సంజయ్ కుమార్ తన డ్యూటీ పాయింట్ వద్ద అప్రమత్తతతో వ్యవహరించి తన వ్యక్తిగత భద్రతను కూడా విస్మరించి,అతను ముందుకు పరిగెత్తి ఆ ప్రయాణికురాలిని కదులుతున్న రైలు నుండి వేగంగా పైకి లాగాడు,దీంతో త్రుటిలో ఆ ప్రయాణికురాలు ప్రాణాపాయం నుండి రక్షించబడింది.ఈ సాహసోపేతమైన చర్యతో ఒక విలువైన ప్రాణాన్ని కాపాడటమే కాకుండా,రైల్వే ప్రయాణికుల భద్రత,భద్రతను నిర్ధారించడంలో ఆర్ పి ఎఫ్ సిబ్బంది నిబద్ధత,అప్రమత్తత,ధైర్యసాహసాలకు ఒక ప్రకాశవంతమైన ఉదాహరణగా నిలుస్తుందని పలువురు అభినందించారు.రైల్వే రక్షణ దళం అత్యున్నత సాంప్రదాయాలకు అనుగుణంగా సిటి సంజయ్ కుమార్ ప్రదర్శించిన అసాధారణ ధైర్యసాహసాలు,నిస్వార్థ విధి అంకితభావానికి జీవన్ రక్ష కింద ప్రత్యేక గుర్తింపు లభించింది.ఆపరేషన్ జీవన్ రక్ష చొరవ కింద,ఆర్ పి ఎఫ్ సికింద్రాబాద్ డివిజన్ 2025లో ముగ్గురు ప్రాణాలను కాపాడింది,అదేవిధంగా రైళ్ల ఢీకొనే ప్రమాదంలో ఉన్న వ్యక్తులతో జరిగే ప్రమాదాలను 2024లో 6గురి ప్రాణాలను కాపాడింది,రైళ్లు ఢీకొనే ప్రమాదంలో ఉన్న వ్యక్తులతో జరిగే ప్రమాదాలను నివారించిందని సికింద్రాబాద్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ సికింద్రాబాద్ ఎ నవీన్ కుమార్ సంజయ్ కుమార్ ధైర్య సాహసాలను ప్రశంసించారు,తమ ఆర్ పి ఎఫ్ సిబ్బంది విలువైన మానవ ప్రాణాలను కాపాడడంలో గొప్ప సేవ చేస్తున్నారని,వారు స్వయంగా గాయపడినప్పటికీ,ప్రయాణీకులను ప్రమాదం నుండి కాపాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు.ముఖ్యంగా ప్రయాణీకులు నడుస్తున్న రైళ్లను ఎక్కడం,దిగించడం మానేయాలని విజ్ఞప్తి చేసారు.




# భావితరాలకు బహుమానంగా బాల సాహిత్యం

**దక్కన్ ల్యాండ్ సంపాదకులు మణికొండ వేదకుమార్**

**అనంత సాగర్ లో రెండు బాలల పుస్తకాల ఆవిష్కరణ**



**హైదరాబాద్, ఆగస్ట్ 21 (ప్రజా జ్యోతి) :**

ప్రతి గ్రామానికి ఒక చరిత్ర ఉంటుందని అలాంటి చరిత్రను లిఖించి పుస్తక రూపంలోకి తెచ్చి భావితరాలకు అందించాలని అందుకు బాలలు సాహిత్య అభిరుచి పెంపొందించుకుని రచనలు చేయాలని దక్కన్ ల్యాండ్ సంపాదకులు మణికొండ వేదకుమార్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలంలోని అనంత సాగర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వ్రాసిన 'అనంత సాగర్ అక్షర కెరటాలు' అనే బాలల కథల పుస్తకాన్ని బాల చెలిమి, దక్కన్ ల్యాండ్ సంపాదకులు మణికొండ వేదకుమార్ ఆవిష్కరించినట్లు బాలచెలిమి కో-ఆర్డినేటర్ ఖైజర్ బాషా గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేద కుమార్ మాట్లాడుతూ బాలల రచనలు ముద్రించడానికి చిల్డ్రన్ ఎడ్యుకేషనల్ అకాడమీ సహాయం చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు బాల సాహిత్యాన్ని ప్రోత్సహించాలని, రేపటి సమాజానికి ఉత్తమ పౌరులను అందించేది సాహిత్యమేనన్నారు. విద్యార్థులు ఎక్కువగా పుస్తకాలు చదవాలని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు ఆచార్యులు డా.రఘు ఏడవ తరగతి విద్యార్థి బి.విశ్వతేజ వ్రాసిన 'విశ్వతేజం' కథల పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులు చిన్న వయసులోనే కథలు వ్రాయడం అద్భుతమని, అది విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపయోగ పడుతుందని, కథలు మన జీవన వికాసానికి సోపానాలని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు కోట జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో భైతి దుర్గయ్య సంపాదకత్వంలో రూపొందించిన పుస్తకాల ఆవిష్కరణ అనంతరం పాఠశాలలో బాల చెలిమి గ్రంథాలయాన్ని ప్రారంభించారు. పాఠశాలకు వందకు పైగా పుస్తకాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో బాల సాహితీ వేత్త గరిపెల్లి అశోక్, కథల తాతయ్య రాజమౌళి, తోట మధుసూదన్, గ్రామస్తులు ధర్మయ్య, కిష్టారెడ్డి, బాబయ్య, ఉపాధ్యాయులు శ్రీదేవి,సమ్మయ్య, నరేష్,దుర్గయ్య, పర్శరాములు, బాల చెలిమి ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు, సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

## శోభన కాలనీలోని ధోబీఘాట్ లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

**కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, ఆగస్ట్ 21 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీ ఆనుకుని ఉన్న రజక సంఘం వారి ధోబీ ఘాట్ లో గతం లో స్లాబ్ నిర్మాణం పూర్తి చేశామని, ఈ క్రమంలో మిగతా పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని గురువారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ నిధులు మంజూరు చేయమని వినతి పత్రంలో కోరారు. అందుకు జోనల్ కమిషనర్ స్థానిక సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కంచి భిక్షపతి, రజక సంఘం నాయకులు బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పనికోసం వచ్చిన బీహారీ యువకుడు అనుమానాస్పద మృతి



**బాలానగర్, ఆగస్ట్ 21 (ప్రజా జ్యోతి) :** బతుకు తెరువు కోసం హైదరాబాద్ వచ్చిన ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ నరసింహ రాజు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ కు చెందిన ఉపేంద్ర కోడా (30) రెండు రోజుల క్రితమే బాలానగర్‌లోని రంగారెడ్డి నగర్‌లో ఉన్న వెర్టెక్స్ ఇంజినీర్స్‌లో పనికి చేరాడు. గురువారం ఉదయం వర్షపు నీరు పోవడానికి కాలువ తవ్వుతున్న సమయంలో, ఉపేంద్ర అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి కుప్పకూలి పడిపోయాడు. వెంటనే అతడితో పాటు ఉన్న తోటి కార్మికులు ఉపేంద్రను సమీపంలోని సౌజన్య ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు మెరుగైన చికిత్స కోసం బీబీఆర్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. బీబీఆర్ ఆసుపత్రికి తీసుకెళ్లేలోపే ఉపేంద్ర మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు.

ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడు దినేష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం తెలుస్తాయని బాలానగర్ డిఐ సక్రమ్ తెలిపారు.

## అమ్మ జ్ఞాపకార్థం వైకుంఠ రథం వితరణ



**చేవెళ్ల ఆగస్టు 21(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామ పంచాయతీకి గోనె కరుణాకర్ రెడ్డి తన అమ్మ వినోదమ్మగారి జ్ఞాపకార్థంగా గురువారం వైకుంఠ రథం అందజేశారు. గ్రామస్తులు వైకుంఠ రథాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేరీ స్వర్ణలత(దర్శన్), మాజీ ఉప సర్పంచ్ ఆరిఫ్ మియా, శేరి రాజు, బిఆర్ఎస్) మాజీ ఉప సర్పంచ్ శేరిల శ్రీనివాస్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గోనె సుజాత (మాధవరెడ్డి), వార్డ్ సభ్యులు ఊరడి వెంకటేష్,బ్యాగరీ శివకుమార్,జుకంటి కృష్ణా, గోనె రామ్ రెడ్డి, గోనె మోహన్ రెడ్డి, గోనె నరేందర్ రెడ్డి,గోనె రాఘవేందర్ రెడ్డి, గోనె సాయి కిరణ్ రెడ్డి,ఊరడి రాములు, గొడిచర్ల రవి,బీజేపీ ఉద్యమ నాయకుడు సూర్యాపేట మహేందర్ గౌడ్, సూర్యాపేట మహేందర్ గౌడ్, ఊరడి సురేష్, నాందరి రాములు,ఊరడి రజినీకాంత్,ఎర్రవల్లి లక్ష్మయ్య, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాలే శ్రీకాంత్ జన్మదిన వేడుకలు





**చేవెళ్ల ఆగష్టు 21(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కాలె యాదయ్య తనయుడు మొయి నాబాద్ మాజీ జడ్పీటీసీ కాలె శ్రీకాంత్ పుట్టినరోజు చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో కేజిఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహి ంచారు. ముందుగా స్థానిక వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చేవెళ్లలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మున్సి పల్ పరిధిలోని దామరగిద్ద వార్డులోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థు లకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు వెంకటేశం గుప్తా, మధు సూదన్ గుప్తా, దావల్గారి గోపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గుం డాల రాములు, కాలె చంద్రకాంత్, నాయకుడు సాయి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, పిఏసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూ దన్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలు నిర్వహణకు

# ప్రతి ఒక్కరు సహకరించాలి

**పోలీస్ అధికారుల సూచనలు పాటించాలి...**

**నార్త్ జోన్ డిసిపి సాధన రష్మి పెరమాల్.**





**తిరుమలగిరి ఆగస్టు 21(ప్రజా జ్యోతి)**
వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు వినాయక మండపాల నిర్వాహకులు ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా పోలీస్ ప్రభుత్వ శాఖల అధికారులకు సహకరించాలని నార్త్ జోన్ డిసిపి సాధన రష్మి పెరుమాల్ కోరారు. గురువారం స్థానిక క్లాసిక్ గార్డెన్స్‌లో సుమారు 400మంది గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రాబోయే గణేష్ చతుర్థి వేడుకలకు అవసరమైన భద్రతా చర్యలను చర్చించి,గణేష్ విగ్రహాల ప్రతిష్టా పన,ముందస్తు సంస్థాపన,నిమజ్జన ఊరేగింపుల సమయంలో ముందస్తు జాగ్రత్త చర్యలపై నిర్వాహకులకు పలు సూచించారు. మెరుగైన భద్రత కోసం మండపాల ప్రదేశాలలో సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేసుకొని స్వీయ రక్షణ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మండపాల వద్ద మండే పదార్థాలు,విద్యుత్ వైరింగ్‌తో సంబంధం ఉన్న ప్రమాదాల దృష్ట్యా నిర్వాహకులకు పూర్తి అవగాహన కల్పిం చారు. అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధిత పరికరాలు సులభంగా అందు బాటులో ఉండే పరికరాలైన నీటి బారెల్స్,ఇసుక అందుబా టులో ఉంచుకోవాలని ,మండపాల నిర్మాణం, అలంకరణల కోసం అగ్ని ప్రమాద నిరోధక పదార్థాలను ఉపయోగించాలని, సురక్షిత మైన విద్యుత్ వైరింగ్,ఓవర్‌లోడ్ సర్క్యూట్ లను నివారించాలని సూచించారు. అగ్ని ప్రమాదా లను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించడానికి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచనలు చేసారు. స్వచ్ఛంద సేవకుల నిర్వాహకులు ప్రతి మండపం వద్ద కనీసం ముగ్గురు స్వచ్ఛంద సేవకులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు .ఎమైనా అవాంచనీయ సంఘటనలు జరిగితే ఆ వివరాలు నమోదు చేయడానికి ఒక వ్యవస్థను నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. మండపాల రద్దీని నివారించడానికి సరైన క్యూ వ్యవస్థ ఏర్పాటు, బారికేడ్ల నిర్మాణం,రాత్రి10గంటల నుండి ఉదయం 6గంటల మధ్య శబ్దస్థాయి పరిమితులు, లౌడ్ స్పీకర్ల పరిమిత వినియోగం పాటించాలని, విగ్రహ నిమజ్జనం సమయంలో భద్రతా చర్యలు, నిర్దేశించిన మార్గాలు వినియోగిం చాలని, ముఖ్యంగా నిమజ్జనం సమయంలో వాహన భద్రత,తుపాకీలు, కర్రలు, బాణసంచా నిషేధం అని తెలిపారు. వినాయక మండపాల నిర్వాహకుల సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత అధికారులతో చర్చించి ఆ సమస్యలను పరిష్కరించి,శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి డాక్టర్ పి అశోక్,బేగంపేట్,కారానా ఎసిపిలు గోపాలకృష్ణ మూర్తి,రమేష్, సుబ్బయ్య, పలువురు ఎస్ హెచ్ ఓలు,ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో ఒకే కుటుంబం చెందిన ఐదుగురు అనుమానస్పద మృతి

**మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు అనుమానస్పద మృత**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):**
మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు అనుమానస్పద మృతి మియాపూర్‌లో విషాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందారు. వీరంతా ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికుల సమాచారం ప్రకారం తెలుస్తుంది,ఈ ఘటన మియాపూర్‌లోని మక్తా మహబూబ్‌పేటలో చోటు చేసుకుంది.
స్థానికులు ఇచ్చిన సమాచారం తో పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుల వివరాలు సేకరించారు. మృతులు నర్సింహ (60), వెంకటమ్మ (55), అనిల్ (32), కవిత (24), అప్పు (2)గా పోలీసులు నిర్ధారించారు. కర్ణాటక గుల్బర్గాకు చెందిన నర్సింహ కుటుంబం గత కొంత కాలం నుంచి హైదరాబాద్ లో నివసిస్తోంది .నర్సింహకు ముగ్గురు కూతుర్లు.కాగా. నర్సింహా, అతని భార్య వెంకటమ్మ, రెండవ కూతురు అల్లుడు, పాపతో మక్తా మహబూబ్‌పేటలో నివసిస్తున్నాడు.. నర్సింహ తోపాటు కుటుంబం మొత్తం కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే వీరంతా బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో రెండవ కూతురు, అల్లుడు పాపతో సహా నర్సింహ.. అతని భార్య వెంకటమ్మ మృతి చెందారని పోలీసుల సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరి ఆత్మహత్యకు ఆర్థిక సమస్యలు కారణమా..? లేదా మరేదైనా కారణాలు ఉన్నాయా..? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

**డీజేలకు అనుమతి లేదు**

**రాత్రి 10 గంటల తర్వాత మైకులు లౌడ్ స్పీకర్లు వాడరాదు**

**మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**బషీరాబాద్ ఎస్ఐ నుమన్ అలీ**




**బషీరాబాద్ ఆగస్టు 21 ప్రజా జ్యోతి**
బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు అనుమతులు తప్పక తీసుకోవాలని బషీరాబాద్ ఎస్ఐ నుమన్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు.

వినాయక చవితి పండుగ సందర్భంగా గణపతి మండప నిర్వాహకులకు తప్పకుండా సూచనలు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణపతి విగ్రహాలను మరియు మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని నిర్వాహకులు తప్పనిసరిగా హెటిటిపిఎస్:// పోలీస్ పోర్టల్. టీఎస్ పోలీస్. జిఓ వి.ఇన్/ఇండెక్స్. హెచ్ టిఎం ద్వారా పర్మిషన్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలి.విద్యుత్ వినియోగానికి సంబంధించి విద్యుత్ శాఖ అధికారుల నుండి ప్రత్యేక అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. డిజేలకు అనుమతి లేదు.రాత్రి 10 గంటల తర్వాత మైకులు/లౌడ్‌స్పీకర్లు వాడరాదు మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.ట్రాఫిక్ కు ఆటంకం లేకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలి.భక్తుల గైడ్, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్స్ మేనేజ్‌మెంట్ కోసం వాలంటీర్లను నియమించాలి.మండపాల వద్ద శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి .ప్రతి మండప నిర్వాహకులు పాయింట్ బుక్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి.మండప కమిటీ సభ్యుల పూర్తి వివరాలు పేరు, తండ్రి పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ నమోదు చేసి, కమిటీ అధ్యక్షుడు, కన్వీనర్, సెక్రటరీ ఎవరో స్పష్టంగా పేర్కొనాలి.పోలీస్ స్టేషన్ నుండి ఇచ్చిన అనుమతి కాపీని మండపంలో కనబడేలా ప్రదర్శించాలి అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.విగ్రహ నిమజ్జనం కోసం ప్రభుత్వం,

గ్రామపంచాయతీ మరియు పోలీస్ శాఖ సూచించిన అధికారిక నిమజ్జన స్థలాలను మాత్రమే వినియోగించుకోవాలని బషీరాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ నుమన్ అలీ అన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కటకటాలోకి

**ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష, జరిమాన విధించిన న్యాయస్థానం**

**వివరాలను వెల్లడించిన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్**



**తాండూర్ ఆగస్టు 21 ప్రజా జ్యోతి :-**
వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 78 మందిపై కేసులు నమోదు చేసినట్లు పట్టణ సీఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇట్టి వ్యక్తులను తాండూర్ మున్సిఫ్ కోర్ట్ న్యాయస్థానం ముందు హాజరపరచగా రూ 1లక్ష 43 వేల జరిమానా విధించినట్లు వెల్లడించారు. అలాగే పలు కేసులను పరిశీలించిన మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ హర్ష చౌదరి, ఐఏఎస్ కేసును పరిశీలించిన అనంతరం తాండూరు పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన గొర్ల స్టాలిన్ తండ్రి నాగయ్య , 37 సంవత్సరాల వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష, రూ 3000 జరిమానా విధించగా,తాండూర్ మండలం ఎల్మ కన్నా గ్రామానికి చెందిన నడిమింటి శ్రీనివాస్ తండ్రి నాగప్ప, వయసు 30 సంవత్సరాల వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష, రూ 3000ల రూపాయల జరమానా విధించారని చెప్పారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన మరో 78 మందికి గాను రూ 1లక్ష 43 వేల జరిమానా విధించారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇక మీదట ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపిన, అలాగే ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించక పోయిన వారిపైన చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకో వడం జరుగు తుందని హెచ్చరించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల విచారణ పూర్తి

**44 మందికి రూ 73 వేల జరిమానా విధించిన న్యాయస్థానం**

**వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ నగేష్**

**తాండూర్ ఆగస్టు 21 ప్రజా జ్యోతి :-**
తాండూర్ రూరల్ సర్కిల్ పరిధిలోని కరణ్ కోట్, యాలాల, బషీరాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ ( మద్యం సేవించి) వాహనాలు నడిపి పట్టుబడిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని రూరల్ సిఐ నాగేష్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ రూరల్ సర్కిల్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైన 44 మందిని గురువారం రోజు తాండూర్ మున్సిఫ్ కోర్ట్ న్యాయమూర్తి, జిల్లా అసిస్టెంట్ కలెక్టర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ హర్ష చౌదరి ఐఏఎస్ ముందు 44 మందిని హాజరు పరచగా కేసును పరిశీలించిన న్యాయమూర్తి రూ 73 వేల రూపాయల జరిమానా విధించినట్లు వెల్లడించారు.

రూరల్ సర్కిల్ పరిధిలోని కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ లో 12 కేసులకు గాను రూ 23 వేలు,యాలాల పోలీస్ స్టేషన్ లో 17 కేసులకు గాను రూ 28వేల 500 రూపాయలు బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో 15 కేసులకు రూ 21వేల 500లరూపాయల జరిమానా విధించినట్లు చెప్పారు.తాండూర్ రూరల్ సర్కిల్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో నమోదైన 44 కేసుల కు సంబంధిత వ్యక్తులకు రూ 73 వేల రూపాయలు జరిమానా చెల్లించేందుకు న్యాయ మూర్తి ఆదేశించినట్లు రూరల్ సీఐ నగేష్ తెలిపారు.

అనంతరంఆయన మాట్లాడుతూ ఇక ముందు ఎవరు కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ లో వాహనా లు నడుపుతూ పట్టుపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జటావత్ సాయి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 21,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ హర్షగూడ గ్రామ మాజీ ఉప సర్పంచ్ రవి నాయక్ తమ్ముడు జటావత్ సాయి కుమార్ తుక్కుగూడ లో నిర్మించిన ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మాజీ కౌన్సిలర్ బాదావత్ రవి నాయక్, సప్పిడి రాజు నాయక్,తుక్కుగూడ మున్సిపాల్టీ యూత్ ప్రసిడెంట్ రాజు హర్షగూడ మాజీ వార్డ్ సభ్యులు జరుపుల రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటీకి ఇవ్వని భూములను పరిరక్షించాలి

**ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి తాడిపర్తి రైతుల వినతి**



**యాచారం, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):**
కురుమిద్ద, తాడిపర్తి గ్రామాల్లో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి రైతులు వినతిపత్రం అందజేశారు. తాడిపర్తి గ్రామానికి చెందిన పలువురు రైతులు తమ భూ సమస్యల్ని పరిష్కరించాలని వినతి అందజేశారు. ఫార్మాసిటీ భూ సేకరణలో రైతులు ఇవ్వని భూములు విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. 300 ఎకరాల భూములకు సంబంధిత రెవెన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ లు చేయడంతో పాటు ఆన్లైన్లో భూముల్ని నమోదు చేయాలని తద్వారా రైతులకు రైతు సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. భూములు ఇవ్వని రైతుల ప్రయోజనాలను కాపాడాలన్నారు. ఫార్మా భూ సేకరణలో గ్రామ రెవెన్యూ పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని రైతుల భవిష్యత్తుతో పాటు రైతులకు దోహదపడుతున్న వ్యవసాయ అనుబంధ రంగాలను కాపాడాలని విన్నవించారు. వినతి అందజేసిన వారిలో మాజీ ఉపసర్పంచ్ రమేష్, సామ నిరంజన్ పలువురు రైతులు ఉన్నారు

## రావిరాలలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించిన ఒనస్ రోబోటిక్ హాస్పిటల్ తుక్కుగూడ



మహేశ్వరం, ఆగస్టు 21,(ప్రజా జ్యోతి) నమస్కారం అన్నగారు ఈరోజు రావిరాల్లో శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవాలయం నందు ఒనస్ రోబోటిక్ హాస్పిటల్ తుక్కుగూడ విశ్వహిందూ పరిషత్ రావిరాల ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. దాదాపు వందమంది ఫ్రీ హెల్త్ క్యాంపులో ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఏదైనా సమస్యలతో ఒనస్ రోబోటిక్ హాస్పిటల్ హాస్పిటల్ లో ఫ్రీ కన్సల్టెన్సీ ఆల్ డిపార్ట్మెంట్స్ చికిత్స చేయడం జరుగుతుందని అదే విధంగా ఎమ్మారై 2500, సిటీ స్కానింగ్ 1500, హార్ట్ ప్యాకేజీ ఈసీజీ టుడికో టిఎంటి డాక్టర్ ఫీజు టోటల్ 999 కాబట్టి ఎవరికైనా ఏదైనా ఆరోగ్య సమస్యలతో హాస్పిటల్ లో సంప్రదించాలని కోరారు. తుక్కుగూడ ఉప్పల్ చంపపేట్ మూడు బ్రాంచ్లు కలవు అదేవిధంగా హెల్త్ క్యాంప్ లో డాక్టర్ శేఖర్,సిస్టర్ రాజేశ్వరి, దయానంద్ హెల్త్ క్యాంప్ ఇంచార్జ్ వెంకట్ రెడ్డి, అయ్యప్ప మెడికల్ స్టోర్ శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ్మా రెడ్డి బదిలీ



తాండూర్ ఆగస్టు 21 ప్రజా జ్యోతి :- తాండూర్ మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ఇదివరకు తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఎసిబీ దాడుల అనంతరం మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి బదిలీ కావడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ యాదగిరి పై ప్రజలకు ఏ మేరకం విశ్వాసము ఉంటుందో వేచి చూడాల్సిందే.

## వికారాబాద్ జిల్లా పైలెట్ ప్రాజెక్టుగా ల్యాండ్ సర్వే

### - జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి ఎం రామ్ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి,ఆగస్టు 21(ప్రజా జ్యోతి): పరిపాలనా సరిహద్దుల డేటాబేస్ (ఏ బి డి బి) లో భాగంగా సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలో గ్రామ సరిహద్దుల సర్వే నిర్వహించడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా సర్వే ఆండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి ఎం.రామ్ రెడ్డి తెలిపారు. జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా గుర్తించి, వికారాబాద్ జిల్లాలో గల అన్ని గ్రామ సరిహద్దులను సర్వే చేయుట కొరకు నిర్ణయించడమైనదని అన్నారు. జిల్లాలో మొదటిగా వికారాబాద్ మండలంలో గురువారం 21-08-2025 నుండి సర్వే పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

# ఇంటింటా మట్టి వినాయకుల దర్శనం

### ఎన్ఎస్ పి ట్రస్ట్ ఆధ్వరంలో మట్టి విగ్రహాల పంపిణీ

### అభినందించిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్స్



తాండూరు ఆగస్టు 21 ప్రజా జ్యోతి :- ఇంటింటా మట్టి వినాయకులనే పూజించాలనే ఉద్దేశంతో ఎన్ఎస్ పి చైర్మన్ శివాని శుభప్రద్ పటేల్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తాండూర్ పురపాలక సంఘం మాజీ చైర్పర్సన్ కోట్రిక విజయలక్ష్మి, తాటికొండ స్వప్న లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్స్ కోట్రిక విజయలక్ష్మి, తాటికొండ స్వప్న ల సమక్షంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన కార్యక్రమంలో భాగంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభసభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు విత్తన వినాయకులను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించమని చెప్పారు. ఇట్టి మట్టి వినాయకుల ప్రతిమలను తాండూరు ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్, ఉద్యోగ సంఘాలు, వ్యాపారస్తులు, యువజన సంఘాలు, జర్నలిస్టులకు మట్టి వినాయకులను పంపిణీ చేసామని వివరించారు. రానున్న వినాయక చవితి ఉత్సవాలలో మట్టి వినాయకులతో పాటు విత్తన వినాయకులను ప్రతిష్టించడం శుభ దినం అన్నారు . వినాయకులను ప్రతిష్టించిన పిదప ప్రత్యేక పూజించిన తరువాత కొబ్బరితొట్టిలో నిమజ్జనం చేయడంతో అందులోని విత్తనాలు మొలకెత్తి పచ్చని తోరణంలా విరబూస్తుందన్నారు. తద్వారా ప్రకృతికి ఎంతో మేలు జరుగుతుంద న్నారు. విత్తన వినాయకునికి జేజేలు పలికి.. ప్రకృతి పరిరక్షణలో అందరు భాగస్వాము లవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు, ట్రస్టు సభ్యులు హరిష్, భాను, ప్రకాష్, పలు సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.



# ప్రతీ ఊరిలో బడితో విద్య

### గుడితో ఆధ్యాత్మికత

### నూతన కమిటీలతో దేవుడి మాన్యాలకు రక్షణ

### మామిడిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణం కార్యక్రమంలో పాల్గొన్న

### మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం, ఆగస్టు 21,(ప్రజా జ్యోతి) ప్రతీ ఊరికి బడి- గుడి ఉంటే విద్యతోపాటు ఆధ్యాత్మిక వాతావరణం భవిష్యత్ తరాలకు అలవడుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట కార్పొరేషన్ మామి డిపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణస్వీకారంలో కేఎల్ఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయాల్లో ధూపదీప నైవేథ్యాలకు కరువు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆలయ కమిటీలతో అభివృద్ధితోపాటు దేవుడి మాన్యాలు, భూములను పరిరక్షించుకోవాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు అయినా ఆలయ కమిటీ ఛైర్మన్ కల్లెం నరేష్ గౌడ్, సభ్యులు చెన్నయ్య, శేఖర్, అనితా, భాస్కర్, రాధిక దేవాదాయశాఖ ఉన్నతాధికారులు, కేఎల్ఆర్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవోతోపాటు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, మామిడిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.



